
www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 281 | ఆదివారం | 16- 03 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4


## నిబంధనలకి నీళ్లు.... ఆహార్యాలె హద్దు







3

# గుడిపై బాంబు దాడి



తొలిఅడుగు, డెస్క్ : అమృత్‌సర్‌లో అసాంఘిక శక్తులు పెచ్చు మీరి విలయ తాండవం చేస్తున్నాయి. అమృత్‌సర్‌తో పాటు గురుదాస్‌పూర్‌లలో వారానికో బాంబు దాడి ఘటన చోటు చేసుకుంటోంది. అక్కడి ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక భయం గుప్పిట్లో బిక్కుబిక్కుమని బతుకుతున్నారు. ఏ క్షణం ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని అల్లాడిపోతున్నారు. తాజాగా, అమృత్‌సర్‌లోని ఓ గుడిపై దుండుగులు బాంబు దాడి చేశారు. బైకుపై వచ్చిన ఆ దుండగులు గుడిపై బాంబు వేసి పరారయ్యారు. ఈ బాంబు దాడిలో గుడి గోడలు, కిటికీలు ధ్వంసం అయ్యాయి. జనాలకు ఏమీ కాలేదు. శుక్రవారం రాత్రి ఈ సంఘటన

2

# కస్టడీలో నన్ను లైంగికంగా వేధిస్తున్నారు..!



తొలిఅడుగు, న్యూఢిల్లీ : గోల్డ్ స్మగ్లింగ్ కేసులో అరెస్ట్ అయిన నటి రన్యా రావు ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్నారు. అయితే ఈ కేసులో తనను ఇరికించారని, కస్టడీలో చిత్రహింసలకు గురిచేశారని నటి రన్యా రావు ఆరోపించారు. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ జనరల్‌కి రాసిన లేఖలో అధికారికంగా చెప్పినట్లుగా తనను విమానాశ్రయ టెర్మినల్ నుండి కాకుండా నేరుగా విమానం నుండే అరెస్టు చేశారని రన్యా రావు ఆరోపించారు. అలాగే కస్టడీ సమయంలో తనపై లైంగిక దాడికి పాల్పడుతున్నారని, నిద్రపోనివ్వడం లేదు, అన్నం కూడా తిననివ్వడం లేదంటూ సంచలన ఆరోపణలు చేశారు. అలాగే తనతో బలవంతంగా వైట్ పేపర్లపై సంతకాలు చేయించారని కూడా పేర్కొన్నారు. బెంగళూరులోని

2

# తండ్రి హత్యపై ఫిర్యాదు




తొలిఅడుగు, విజయవాడ : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను మాజీమంత్రి, దివంగత వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇవాళ (శనివారం) సాయంత్రం విజయవాడ రాజ్‌భవన్‌కు వెళ్లిన సునీత రెడ్డి తన తండ్రి హత్య కేసుపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. వివేకాను అతి కిరాతంగా హత్య చేశారని, ఈ కేసులో తనకు న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి చేశారు. కేసు దర్యాప్తు వేగవంతం చేసేలా చూడాలని కోరారు. హత్య జరిగిన నాటి నుంచి నేటి వరకూ జరిగిన పరిణామాలను గవర్నర్‌కు వివరించారు. కాగా, ఈరోజు వైఎస్ వివేకా వర్ధంతి సందర్భంగా ముందుగా పులివెందులలో సునీత నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తన తండ్రి

2

# పవన్ వ్యాఖ్యలకు కౌంటర్

- మరోసారి భాషా వివాదంపై చర్చ
- హిందీ భాషను వ్యతిరేకించడంపై స్పందిస్తూ పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు
- అన్ని భాషలు అవసరమే అంటూ పరోక్షంగా తమిళనాడు ప్రభుత్వాన్ని విమర్శించారు



2

తొలిఅడుగు, అమరావతి : హిందీ భాషా గురించి కొనసాగుతున్న వివాదం గురించి తెలిసిందే. తమపై హిందీని బలవంతంగా కేంద్రం రుద్దుతుందని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తోంది. అలాంటిదేం లేదని కేంద్ర ప్రభుత్వం అంటోంది. ఈ క్రమంలో పిఠాపురంలో జరిగిన జనసేన 12వ ఆవిర్భావ సభలో ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హిందీ భాషను వ్యతిరేకించడంపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు

# అసెంబ్లీలో సీఎం రేవంత్ ఫైర్

- ఆడవాళ్లపై పెయిడ్ ఆర్టిస్టులతో నీచభాష మాట్లాడిస్తారా?
- తెలంగాణలో ఎప్పుడూ లేని పైశాచిక సంస్కృతి తెచ్చారు
- సమాజానికి ఇదో చీడ పురుగులా మారే ప్రమాదం
- సోషల్ మీడియా నియంత్రణకు అవసరమైతే చట్టం
- జర్నలిస్టు ముసుగేసినా క్రిమినల్‌గానే చూస్తాం



తొలిఅడుగు, హైదరాబాద్ : యూట్యూబ్, సోషల్ మీడియాను అడ్డం పెట్టుకుని, జర్నలిస్టుల ముసుగు వేసుకొని తన కుటుంబంపై నీచమైన భాష వాడుతూ ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేస్తున్న వారిని సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. కిరాయి మూకలను అడ్డం పెట్టుకొని పథకం ప్రకారం చేపడుతున్న ప్రచారం వెనుక కేసీఆర్ కుటుంబం ఉందని, ఆయనే వాళ్లను అదుపులో పెట్టుకోవాలని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఇలాంటి పైశాచిక పోకడలను ప్రోత్సహిస్తే ఎవ్వరినీ వదిలేది లేదని, ఉప్పు పాతర వేయడం ఖాయమని పరోక్షంగా కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తన ఓపిక నశించిందని తెలిస్తే లక్షల మంది అభిమానులు రోడ్ల మీదకు వచ్చి ఒక్కొక్కడినీ గుడ్డలూడదీసి కొడతారని హెచ్చరించారు. ప్రజాజీవితంలో ఉన్న వారిని నీచమైన భాషతో మానసికంగా దెబ్బతీసి ప్రయోజనం పొందాలని చూస్తున్న వారికి చెక్ చెప్పడం కోసం అవసరమైతే చట్టాన్ని సవరిస్తామని శనివారం సభాముఖంగా ప్రకటించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రి సభలో సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన తన ఇంటి ఆడపడుచులను నీచమైన భాషలో నిందిస్తూ మాట్లాడించి, వాటిని ఆడపిల్లల సోషల్ మీడియా ఖాతాల ద్వారా పోస్టింగులు చేయించడంపై తీవ్ర భావోద్వేగంతో స్పందించారు.

యూట్యూబ్ ఛానళ్లు, సోషల్ మీడియా కట్టడికి సంబంధించి సభలో ఒకరోజు చర్చ జరపాలని పిలుపునిచ్చారు. పెయిడ్ ఆర్టిస్టుల్ని పార్టీ ఆఫీసులో పెట్టి, తిట్లను రికార్డు చేసి సోషల్

2

# కేసీఆర్‌పై... రేవంత్ రెడ్డి సెటైర్లు



తొలిఅడుగు, హైదరాబాద్ : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తెలంగాణ శాసన మండలిలో సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారా? లేక వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా? అంటూ

2

# బాబోయ్ ఎండలు



తొలిఅడుగు, అమరావతి : ఏపీలో రోజు రోజుకి ఎండ తీవ్రత పెరిగిపోతోంది. మండే ఎండలతో అడుగు బయటపెట్టాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. ఎండ తీవ్రతకు పలు జిల్లాల్లో 42 డిగ్రీలు దాటి

2

# గుడిపై బాంబు దాడి



మొదటిపేజీ తరువాయి

చోటుచేసుకుంది. గుడి పూజారి శనివారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీటీవీ ఫొటేజీలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలిస్తున్నారు. వీలైనంత త్వరగా నిందితులను పట్టుకుంటామని అమృత్‌సర్ పోలీస్ కమిషనర్ గురుప్రీత్ సింగ్ బుల్లార్ అన్నారు. గుడిపై దాడికి సంబంధించిన దృశ్యాలు అక్కడే ఉన్న సీసీటీవీల్లో రికార్డు అయ్యాయి. ఆ సీసీటీవీ ఫుటేజీల ప్రకారం.. రాత్రి కావటంతో ఆ ప్రదేశం మొత్తం నిర్మానుషంగా ఉంది. బైకుపై ఓ ఇద్దరు వ్యక్తులు గుడి దగ్గరకు వచ్చారు. బైకు ఆగిన తర్వాత వెనకాల కూర్చున్న వ్యక్తి తనతో పాటు తెచ్చుకున్న బాంబును గుడిపై విసిరాడు. ఆ వెంటనే బైకు మీద వచ్చి కూర్చున్నాడు. అతడు వచ్చి కూర్చున్న వెంటనే బైకు అక్కడినుంచి వెళ్లిపోయింది. బాంబు తీవ్రతకు ఆ ప్రాంతం మొత్తం దద్దరిల్లిపోయింది. నిప్పు కణికలు ఎగసిపడ్డాయి. దాడికి సంబంధించిన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గత నాల్నుగు నెలల నుంచి అమృత్‌సర్‌తో పాటు గురుదాస్‌పూర్‌లో బాంబు దాడి ఘటనలు విపరీతంగా పెరిగిపోయాయి. ముఖ్యంగా పోలీస్ స్టేషన్‌లపై బాంబు దాడులు ఎక్కువగా జరుగుతున్నాయి.

# పవన్ వ్యాఖ్యలకు కౌంటర్

మొదటిపేజీ తరువాయి

చర్చనీయాంశమయ్యాయి. హిందీని వ్యతిరేకించేవారు తమ సినిమాలను హిందీలోకి ఎందుకు డబ్ చేస్తున్నారు? అని ఆయన ప్రశ్నించారు. అన్ని భాషలు అవసరమే అంటూ పరోక్షంగా తమిళనాడు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ క్రమంలో పవన్ వ్యాఖ్యలకు కౌంటర్‌గా డీఎంకే పార్టీ నేతలు కూడా స్పందించారు. తాము హిందీని ద్వేషించడం లేదని, తమపై బలవంతంగా రుద్దడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామంటూ పేర్కొన్నారు. దీంతో పవన్ కళ్యాణ్ మరోసారి హిందీ భాష వివాదం గురించి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. “ఒక భాషను బలవంతంగా రుద్దడం లేదా ఒక భాషను గుడ్డిగా వ్యతిరేకించడం, రెండూ మన భారతదేశ జాతీయ, సాంస్కృతిక ఏకీకరణను సాధించడంలో ఉపయోగపడవు. నేను ఎప్పుడూ హిందీని ఒక భాషగా వ్యతిరేకించలేదు. దానిని తప్పనిసరి చేయడాన్ని మాత్రమే నేను వ్యతిరేకించాను. (నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ) 2020లో హిందీని తప్పనిసరి చేయలేదు, దానిపై తప్పుడు కథనాలను వ్యాప్తి చేయడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. 2020 ప్రకారం, విద్యార్థులు విదేశీ భాషతో పాటు ఏవైనా రెండు భారతీయ భాషలను (వారి మాతృభాషతో సహా) నేర్చుకునే వెసులుబాటు ఉంది. వారు హిందీ వద్దనుకుంటే, తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలి, మెయిటీ, నేపాలీ, సంతాలి, ఉర్దూ లేదా ఏదైనా ఇతర భారతీయ భాషను ఎంచుకోవచ్చు. బహుళ భాషా విధానం విద్యార్థులకు ఎంపిక చేసుకునే సాధికారత కల్పించడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశ గొప్ప భాషా వైవిధ్యాన్ని కాపాడటానికి దీన్ని రూపొందించారు. రాజకీయ అజెండాల కోసం ఈ విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడంతో పాటు పవన్ కళ్యాణ్ తన వైఖరిని మార్చుకున్నాడు అనడం అవగాహన లేమిని ప్రతిబింబిస్తుంది. ప్రతి భారతీయుడికి భాషా స్వేచ్ఛ, విద్యా ఎంపిక అనే సూత్రానికి జనసేన పార్టీ దృఢంగా కట్టుబడి ఉంది.” అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# తండ్రి హత్యపై ఫిర్యాదు

మొదటిపేజీ తరువాయి

మృతిచెందుతున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. హత్య జరిగి ఆరేళ్లు గడిచిపోయాయని, అయినా కేసు మాత్రం కొలిక్కి రాలేదంటూ సునీత రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత సమయం గడిచినా సీబీఐ కోర్టులో కనీసం ట్రయల్ కూడా ప్రారంభం కాలేదని విమర్శించారు. ఈ కేసును సీబీఐ తిరిగి దర్యాప్తు చేపట్టాలని కోరుకుంటున్నట్లు చెప్పారు సునీత. అయితే కేసు దర్యాప్తును అడ్డుకునేందుకు కొన్ని శక్తులు పని చేస్తున్నాయని ఆరోపించారు. వివేకాను చంపిన నిందితుల్లో ఒక్కరు మినహా అందరూ బెయిల్‌పై బయటే తిరుగుతున్నారని, సాక్షులు మాత్రం చనిపోతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షులను వాగ్మూలం వెనక్కి తీసుకోవాలంటూ నిందితులు హడలెత్తిస్తున్నారని సునీత చెప్పుకొచ్చారు. ఇన్నేళ్లయినా తమ కుటుంబానికి న్యాయం జరగడం లేదని, నిందితులకు కఠిన శిక్ష పడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# లైంగికంగా వేధిస్తున్నారు..!

మొదటిపేజీ తరువాయి

ప్రత్యేక కోర్టు ఆమె బెయిల్ పిటీషన్‌ను కొట్టేసిన తర్వాత రోజు ఆమె ఈ ఆరోపణలు చేశారు. అయితే ఈ గోల్డ్ స్మగ్లింగ్ వెనుక రాజకీయ నాయకులు, పోలీస్ అధికారులు ఉన్నారనే ఆరోపణలు రావడంతో ఈ కేసు తీవ్ర వివాదాస్పదమైంది. కర్ణాటక అసెంబ్లీలో కూడా ఈ కేసు విషయమై తీవ్ర దుమారం రేగింది. ప్రతిపక్ష బీజేపీ, అధికార పక్ష కాంగ్రెస్ మధ్య ఈ కేసు విషయంతో రచ్చ రచ్చ జరిగింది.బంగారం అక్రమ రవాణాలో రన్యా రావు సవతి తండ్రి, కర్ణాటక డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కే రామచంద్రరావు ప్రమేయం ఉందనే ఆరోపణలపై కర్ణాటక ప్రభుత్వం దర్యాప్తుకు ఆదేశించిన విషయం తెలిసిందే. దుబాయ్ నుంచి 14 కిలోలకు పైగా బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రన్యా రావును మార్చి 3న కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు అరెస్ట్ చేశారు.

# కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు

ఎద్దేవా చేశారు. 15 నెలలుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా జీతభత్యాలు పొందుతున్నారని రేవంత్ రెడ్డి ఆగ్రహించారు. ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకూ రూ.57 లక్షల జీతం తీసుకుని కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..”కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని, అసెంబ్లీకి రావాలని కోరుతున్నా. నిద్రపోయే వారిని లేపొచ్చు కానీ.. నటించే వారిని లేపలేం. సభకు వచ్చి కేసీఆర్ విలువైన సూచనలు ఇవ్వాలి. ఆయన సభకు రాకుండానే లక్షల రూపాయలు జీతంగా తీసుకుంటున్నారు. అసెంబ్లీకి కేసీఆర్ రారు.. ఆయన తన నియోజకవర్గంలోనూ క్షేత్రస్థాయిలో పర్యటించరు. రైతుల ఆత్మహత్యలకు వారి అప్పులే ప్రధాన కారణం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం. ఆరు నెలల్లోనే రూ.25 వేల కోట్ల రుణమాఫీ కింద చెల్లించాం. అన్నదాతలకు క్వింటాల్ వరికి రూ.500 బోనస్ ఇస్తున్నాం. కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాకుండానే 1.57 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాంధించాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని ప్రజలే అంటున్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే రైతులకు నీరిస్తున్నాయి. ఎన్నికల కోడ్ సాకుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక రైతుబంధు చెల్లించాం. భూమి లేని రైతు కూలీలకు ఆత్మీయ భరోసా ఇచ్చాం. రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇచ్చే పథకం తెచ్చాం. కాళేశ్వరం నుంచి చుక్కనీరు లేకుండా రికార్డు స్థాయి పంటలు పండాయి. వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్లే అని గతంలో కేసీఆర్ అన్నారు. కానీ మేం మొత్తం ధాన్యం కొనుగోలు చేశాం. అలాగే మహిళా సాధికారతకు ఎన్నో పథకాలు చేపట్టాం. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దాని కోసం రూ.1,775 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో కేసీఆర్ ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఇచ్చారా?. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే మా లక్ష్యం. మహిళా సంఘాలకు వెయ్యి ఆర్టీసీ అద్దె బస్సులు ఇచ్చాం. వారికి వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లు అందిస్తాం. కేసీఆర్ విషయంలో స్ట్రేచర్‌పై మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నామని” చెప్పారు. కాగా, తెలంగాణ శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుండగానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పెద్దఎత్తున నిరసనకు దిగారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం శాసనమండలి నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.

# బాబోయ్ ఎండలు





ఉష్ణోగ్రతలు నమోదు అవుతన్నాయి. ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాలలో అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అనకాపల్లి జిల్లా నాతవరం, ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం తిమ్మాయపాలెం లోను 42.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు మూడు డిగ్రీలు ఎక్కువేనని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఏప్రిల్ రెండవ వారానికి ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తరాంధ్రలోని అనకాపల్లి, పార్వతీపురం మన్యం, పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, నంద్యాల, పల్నాడు జిల్లాలలో ఎండ తీవ్రత విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న తరుణంలో రాష్ట్ర ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అవసరం అయితే తప్ప మధ్యాహ్నం సయమంలో బయటికి రాకుండా ఉండాలని కోరుతున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లోనే బయటి పనులు చక్కబెట్టుకోవాలని సూచిస్తున్నారు. అలాగే శరీరానికి చలువు చేసే పానీయాలు తీసుకోవాలని అన్నారు.

# అసెంబ్లీలో సీఎం రేవంత్ ఫైర్

మొదటిపేజీ తరువాయి


మీడియాలో పెట్టిన వారిపై పోలీసులు కేసులు పెడితే బీఆర్ఎస్ వారికి ఎందుకు దుఃఖం వస్తోందని ప్రశ్నించారు. ఇదే కేసీఆర్ 2014-15 మధ్యకాలంలో కొత్త ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసినప్పుడు టీవీ 9, ఏబీఎన్‌లలో చిన్న సన్నివేశం ప్రసారం చేస్తే ఏకంగా ఏడాది కాలం బ్యాన్ చేశారని గుర్తు చేశారు. జర్నలిస్టుల ముసుగు వేసుకున్న కొందరు వ్యక్తులు తమ ఎకౌంట్లలో పెడుతున్న భాష వింటుంటే తన రక్తం మరుగుతోందన్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఓపిక పడుతున్నామని వ్యాఖ్యానించారు. “సీఎం కుటుంబ సభ్యుల్ని అంత మాటలంటున్నారంటే మీరు మనుషులేనా? మీకు భార్యబిడ్డలు, తల్లిదండ్రులు లేరా? మీ అమ్మనో, చెల్లినో, భార్యనో ఈ రకంగా మాట్లాడితే వింటావా? అరెస్టను ఖండిస్తూ ట్విట్టర్ పోస్టును పెట్టిన వారిని(కేటీఆర్) ప్రశ్నిస్తున్నా. నా భార్యను, నా బిడ్డను తిడితే నాకు నొప్పి అయితది. ఒక ఆడబిడ్డను అవమానిస్తే మీకు నొప్పి కాదా? మనం ఏ సంస్కృతిలో ఉన్నాం” అని విపక్షాన్ని నిలదీశారు. ప్రజాజీవితంలో ఉన్న నేతలను విమర్శించడంలో తప్పులేదని, దాన్ని వదిలేసి, ఇంట్లో ఉండే ఆడోళ్ల గురించి మాట్లాడే సంస్కృతి ఎక్కడి నుంచి నేర్చుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ పోరాట సంస్కృతిని సర్వనాశనం చేసి విష సంస్కృతిని తెచ్చి, నోటికొచ్చింది మాట్లాడించి పోస్ట్ చేస్తున్నారన్నారు. “వారు తిట్టిన తిట్లకు నా పేరు తీసేసి మీ పేరు రాసుకోండి అక్కడ. మీకు అన్నం తినబుద్ది అయితదో నేను చూస్తా” అని కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి బలహీనుడు కాదని, ఓపిక పట్టి, మర్యాద కోసం ఉంటున్నానని గ్రహించాలని చెప్పారు. “కేసీఆర్, మీ పిల్లలకు బుద్ధి చెప్పండి. ఇది మంచిది కాదు. మాట జారితే దాని ఫలితం ఎలా ఉంటదో అనుభవిస్తారు. ఆత్మగౌరవాన్ని చంపుకుని పదవికోసం లాలూచీ పడి దిగజారే రాజకీయాలు చేయను. ఉన్నంత కాలం నిటారుగా ఉంటా. ఏదీ పడితే అది మాట్లాడితే ఇక నుంచి ఊరుకోను. కోర్టుకు పోతే బెయిలొస్తది, చేతనైనంత వరకు మానసికంగా దెబ్బతీసి ప్రయోజనం పొందాలనుకుంటున్నారేమో. అవసరమైతే చట్టాన్ని సవరిస్తాం. ఆడపిల్లలు ఆ రకమైన భాషను వాడి ఆడపిల్లలే వాళ్ల ప్లాట్‌ఫామ్‌లలో పోస్టు చేయడం మంచిదా? తెలంగాణలో ఇలాంటి సాంప్రదాయం ఎప్పుడైనా ఉందా? ఉద్యమ సమయంలోనూ ఈ తరహా భాషాప్రయోగం జరగలేదు” అన్నారు.

– జర్నలిస్టులెవరో గుర్తించండి

రాష్ట్రంలో జర్నలిస్టులెవరో మీడియా సంఘాలే గుర్తించాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వాళ్ల లిస్టులో ఉన్న జర్నలిస్టులు తప్పు చేస్తే ఏ శిక్ష వేయాలో సంఘాలే చెప్పాలని కోరారు. జాబితాలో లేనివాడు జర్నలిస్టు ముసుగు వేసుకొని వస్తే కిమినల్స్‌కు ఎలా జవాబు చెప్పాలో గట్లనే చెబుతామని, గుడ్డలు ఊడదీసి కొడతా అని ఘాటుగా హెచ్చరించారు. తానూ మనిషినేనని, చీమూ నెత్తురూ ఉందని, సీఎం కుర్చీలో ఉన్నందుకు అన్నింటినీ భరిస్తాననే భ్రమలు పెట్టుకోవద్దని అన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న నేపథ్యంలో చట్ట పరిధిలోనే అన్ని శిక్షలూ పడేట్లు చూస్తామని చెప్పారు. “ఈ విశృంఖలత్వాన్ని ఆపాలి. భవిష్యత్తులో ఇది తెలంగాణకు చీడ పురుగులా మారుతుంది. దీనిపై సభలో చర్చిద్దాం. ఒక చట్టాన్ని చేద్దాం. సభాపతి ఆదేశిస్తే సంబంధిత మంత్రి జర్నలిస్టు సంఘాలను పిలిచి మాట్లాడతారు. ఒక మంచి సంప్రదాయానికి తెలంగాణ వేదిక కావాలి. స్వీయ నియంత్రణతో పాటు రాజ్యాంగపరమైన నియంత్రణ కూడా అవసరమే” అన్నారు.

# నిబంధనలకి నీళ్లు.... ఆహార్యాలె హద్దు

- గోరంత అనుమతులు కొండంత నిర్మాణాలు.
- నిబంధనలను ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు ఉండవా.
- కొంతమంది అధికారులు అమ్మామ్యలకు బానిసలై అక్రమ నిర్మాణాల వైపుకన్నెత్తికుడాచూడని వైనం.
- పట్టణ ప్రణాళికకు విరుద్ధంగా నిర్మించిన భవనాలు పట్టణ అభివృద్ధికి అడ్డు.
- అక్రమ నిర్మాణాల వల్ల నీటి వనరులు, గాలి కాలుష్యం పెరుగుతుంన్నా పట్టించికొని వైనం..
- ప్రజా భద్రతకు ముప్పు అనుమతులు బేఖాతారు చేస్తూ నిర్మించిన భవనాలు భూకంపాలు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రమాదకరంగా మారతాయి.
- అక్రమ అంతస్తుల నిరోధించే చర్యలు ఉండవా.
- చట్టాలను కఠినంగా అమలు చేయకపోవడం, అక్రమనలకు అజ్యం పోస్తున్నది.
- అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు అమలుచెయ్యాలి.


ప్రాకాశం పంతులు నగర్, రుడా మేస్త్రి నగర్ 2


గాజులరామారం మల్లారెడ్డి నగర్


తొలి అడుగు, మర్చి 13,కుత్బుల్లాపూర్ :- కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం జీ హెచ్ యం సి సర్కిల్ 26, అక్రమనిర్మానాలు,చట్టవిరుద్ధంగా నిర్మించిన భవన నిర్మాణాలు. ఇవి పట్టణాభివృద్ధికి, పర్యావరణానికి, నీటి సమస్యలకి, డ్రైనేజీ వ్యవస్తకి ప్రజా భద్రతకు పెద్ద ముప్పు అని తెలిసినా ఏల్లాట్టి చెర్యలు తీసుకోకపోవడంతో అధికారుల వైఫాల్యం అని అనుకుంటున్నారు. కుత్బుల్లాపూర్ జీ హెచ్ యం సీ సర్కిల్ 26 లో అక్రమ భవన నిర్మాణదారులతో స్థానిక పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు అక్రమ నిర్మాణదారులు ఇచ్చే అమ్య అమ్య లకు కక్కుర్తిపడి అక్రమ నిర్మాణాలకు అండ గా నీలుస్తున్నారాని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. జీ ం2 అంతస్థుల అనుమతులతో ఐదు అంతస్తులు మరియు పెంట్ నిర్మస్తూ ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అని బహాటంగా అనుకుంటున్నారు. చట్టాలను కఠినంగా అమలు చేయకపోవడం, అక్రమనలకు అజ్యం పోస్తున్నది అని అక్రమనిర్మాణలపై ఫిర్యాదులు అందుతున్నా, పలు వార్తాపత్రికల్లో వార్తా కథనాలు వెలువడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది, అందుకు నిదర్శనం ఇవి.!

- ప్రాకాశం పంతులు నగర్, రుదమేస్త్రి నగర్

జీ ంటూ అనుమతులతో అదనపు అంతస్తూ నిర్మాణం త్వర త్వరగా ముగించి కలర్లు దిద్దడంతో అక్రమం సక్రమం అవుతదా, ఏలాంట్టి సెట్ బ్యాకులు లేకుండా నిర్మించి... హడావిడిగా స్కూల్ బోర్డు లు తగిలించడం తో సక్రమంఐయిాందా. ఇల్లాట్టి కలర్లు ముందస్తు వెలుపలి భాగం ముగించి కలర్లు రుద్దడం పరిపాటీగా మారింది అని చెప్పుకుంటున్నారు. దీనిని ఆదర్శం గా తీసుకొని ప్రక్కన మరో నిర్మాణం ముందస్తు వెలుపలి భాగం ముగించి కలర్లు రుద్దడం ప్రారంభం అయింది. జీ ంటూ అనుమతులతో పెంట్ నిర్మాణం కుడా కొనసాగుతున్న వైనం. ఇలా నిర్మిస్తున్న నిర్మానాలు జీ హెచ్ యం సీ సర్కిల్ 26 టౌన్ ప్లానింగ్ అధికారులకు కానుబడటంలేదా... చూసి చూడనట్టు వదిలేస్తున్నారా అని పలువురు చేర్చిచు కుంటున్నారు.

- గాజులరామారం మల్లారెడ్డి నగర్

గాజులరామారం మల్లారెడ్డి నగర్, రోడ్డు నెంబర్ 8లో జీ ంటూ అనుమతులతో అదనపు అంతస్టులు నిర్మిస్తున్నా అటువైపు కన్నెత్తిచూడని పట్టణ ప్రణాలిక అధికారులు. కొందరు ఇ నిర్మాణం ఒక ప్రభుత్వఅధికారిది, ఆ అధికారికి కొందరు రాజకీయ నాయకులసహకారం వున్నది ఏవ్వరు దీనిజోలికి రారు అని చెప్పడం చాలా విచిత్రంగావున్నది అని చెప్పుకుంటున్నారు. ఒక ప్రభుత్వఅధికారికి మున్సిపల్ నిబంధనలు వర్తిచవా ఇష్ట రాజ్యమేనా, సాధారణ ప్రజలకు మాత్రం అన్ని అనుమతులు చట్ట ప్రకారమే ఉండాలి లేదు అంటే చట్టప్రకారం చెర్యలు తీసుకుంట్టారు, పేదవాడికి ఒక న్యాయం పైస ఉన్నోడికి మరో న్యాయంమా స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇ నిర్మానాలపై సర్కిల్ 26 పట్టణ ప్రణాళిక అధికారులు చెర్యలు తీసుకోవాలని, క్షేత్రస్తాయి లో పై అధికారులు పరిశీలన జరిపి చెర్యలు తీసుకొని జీ హెచ్ యం సీ అదాయానికి గండి పడకుండాచూడాలని పలువురు కోరుతున్నారు.


ప్రాకాశం పంతులు నగర్, రుడామేస్త్రి నగర్

## వి ఎస్ ఎఫ్ ఆద్వర్యంలో స్కాలర్షిప్ ల కోసం భిక్షాటన చేసి వినూత్న నిరసన తెలిపిన జనగామ విద్యార్థులు

### ప్రభుత్వానికి నిధులు పంపిస్తాము అంటూ వందలమంది విద్యార్థుల భిక్షాటన


తొలిఅడుగు,జనగామ, మార్చి 15 : జనగామ జిల్లా కేంద్రంలో ఈరోజు వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ (వి ఎస్ ఎఫ్) ఆద్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని వందల మంది విద్యార్థులు రొడ్డుపైకి వచ్చి భిక్షాటన చేశారు. కాలేజీలకు స్కాలర్షిప్స్ విడుదల చేయమంటే ప్రభుత్వం నిధులు లేవని చెప్పడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందనీ, కాలేజీలు ముత్తపడితే ఎలా చదువుకోవాలని విద్యార్థులు వినూత్నంగా "షాపుల వద్దకు వెళ్లి భిక్షాటన చేస్తూ ప్రభుత్వం దగ్గర నిధులు లేవు కాబట్టి మేము భిక్షాటన చేసి ప్రభుత్వానికి నిధులు పంపిస్తాము, ఎప్పుడైనా స్కాలర్షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వాహనదారుల వద్ద, షాపుల్లో బాలికలు, బాలురు తిరుగుతూ విద్యార్థుల ఆవేదన చెపుతూ భిక్షాటన చేశారు" ఈ సందర్భంగా




వి ఎస్ ఎఫ్ అధ్యక్షులు మంగళంపల్లి రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి, విద్యార్థులకు పెండింగ్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు భిక్షాటన చేసి నిధులు సేకరిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నల్ల రాహుల్, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు..

## బహుజన రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

### ఘనంగా మాన్యవర్ కాన్షిరాం 91వ జయంతి వేడుకలు -బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నీర్మాల రత్నం



తొలిఅడుగు, జనగామ, మార్చి 15 : బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నీర్మాల రత్నం, జిల్లా ఇంచార్జ్ బస్వాగల్ల సిద్దయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నూతన కార్యాలయానికి ప్రారంభించిన అనంతరం జనగాం చౌరస్తా లో ఉన్న అంబేద్కర్ పూలే అధ్యయన వేదికలో జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి నీర్మాల రత్నం, జిల్లా ఇంచార్జ్ బస్వాగల్ల సిద్దయ్య హాజరై మాట్లాడుతూ మహనీయుల ఆశయాల కోసం నిరంతరం శ్రమించి, అణగారిన వర్గాల ప్రజలకు రాజ్యాధికారం మాత్రమే అన్నిటికి ప్రదానం అని చెప్పిన మహనీయుడు అని కొనియాడారు.బహుజన రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని నిరూపించిన సోషల్ ఇంజనీరింగ్, రాజనీతిజ్ఞుడు మాన్యవర్ కాన్షిరాం అని ఆయన సేవలను కొనియాడారు. ఒక మహిళను దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రి పీటమెక్కించిన యోధుడు కాన్సీరామ్ గారని అన్నారు. మండల్ కమిషన్ కొరకు నాటి ప్రధానిపై అల్టిమేట్ జారీ చేసి బీసీలకు రిజర్వేషన్లు సాధించిన ఘనత కేవలం కాన్సీరాం కే చెందుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.దేశంలో ఎక్కువ జనాభా ఉన్న బిసిలకు ఒక రాజకీయ పార్టీ ఉండాలని బహుజన్ సమాజ్ పార్టీ ఏర్పాటు చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాపాక శ్రీశైలం, జనగామ అసెంబ్లీ ఇంచార్జ్ జెరిపోతుల మల్లయ్య, జనగామ అసెంబ్లీ అధ్యక్షులు చిలుముల అర్జున్,స్టేషన్ ఘన్పూర్ అసెంబ్లీ అధ్యక్షులు జలగం ప్రవీణ్,పాలకుర్తి, అసెంబ్లీ అధ్యక్షులు ఇదునూరి ప్రసాద్,జిల్లా మహిళా నాయకురాలు తాంద్ర లావణ్య, నాయకులు తాంద్ర అఖిల్, తాంద్ర సిద్దులు,గుండె ఉదయ్, నారాగోని రాజు,డి. నాగరాజు, రాజు,బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సాంప్రదాయ నృత్య ప్రదర్శన




తొలిఅడుగు, శ్రీశైలం, శ్రీశైలం దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) శుక్రవారం నాడు రాధిక డాన్సు అండ్ మ్యూజిక్ అకాడమీ, పశ్చిమగోదావరి జిల్లా వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయనృత్య కార్యక్రమం నిర్వహించబడుతోంది.ఈ కార్యక్రమములో మహాగణపతిం, ప్రణవనాదం, అదిగదిగో శ్రీశైలం, శివతాండవం, ఓం నమ:శివాయా తదితర గీతాలకు విశాఖ ప్రకాశ్, వేదశ్రీ, కార్తిక, శ్రీనిధి, భరద్వాజ్, నరహింహ ప్రణవ్, దినేష్, నిత్య, చిన్మయి, ప్రియాంక, దివ్య, దీపిక, మౌనిక, శ్రీలక్ష్మి రాధిక, రవికిరణ్, స్వాతి, వందన, వసంత, ఆదిలక్ష్మి, సులోచన, లక్ష్మి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయ.

# శ్రీ స్వామి అమ్మవార్లకు ఊయల సేవ



తొలిఅడుగు, శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం శుక్రవారం సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవను నిర్వహించనున్నది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబ డుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యా ణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబ డుతుంది.ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మ వార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.

# అన్నప్రసాద వితరణ పథకానికి విరాళము



తొలిఅడుగు, శ్రీశైలం, శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం నిత్యం నిర్వహించే అన్నప్రసాద వితరణ పథకానికి శుక్రవారం నాడు శ్రీ కే సురేష్ కర్నూలు జిల్లా వాస్తవ్యులు 1,00,116 విరాళాన్ని సహాయ కార్యనిర్వణ అధికారి జి. స్వాములకు అందజేశారు.విరాల భక్తులకు తగు రశీదుని శ్రీ స్వామి అమ్మవార్ల లడ్డు ప్రసాదాలను,శేషవస్త్రాలను దేవస్థానం వారు దాతలకు అందించడం జరిగింది.

# రక్త దానం ప్రాణం నిలుపుతుంది

**- రక్తదానాన్ని ప్రోత్సహిద్దాం..ప్రాణాలను కాపాడుకుందాం - వైకాపా కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డి**



తొలిఅడుగు, కర్నూలు సిటీ : హని డిజిటల్ స్టూడియో ఆధ్వర్యంలో ని కె ఆర్ పి ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని శనివారం వైకాపా కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని రక్తదానం ఎందరో ప్రాణాలను కాపాడుతుందని నేడు యువత రక్తదానం చేయడానికి ముందు రావడం చాలా అభినందనీయమన్నారు. ఇలాంటి శిబిరాలను ఏర్పాటు చేసి రక్త దాతలను ప్రోత్సహించడం కెఆర్పి ఫౌండేషన్ చేయడం ఆ సత్కార్యాన్ని చేపట్టడం చాలా అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. అనంతరం ఆయన రక్తదాతలను పేరుపేరునా వారి దగ్గరికి వెళ్లి అభినందించారు.

# కోడుమూరు మండలంలో ఎంఈఓ తైమూర్ భాష ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్ష ఏర్పాట్లు





తొలిఅడుగు, కోడుమూరు: 1కర్నూలు జిల్లా కోడుమూరు మండలం లో కోడుమూరులో పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి అయినవి స్థానిక ఎంఈఓ తైమురి భాష గారు తెలియజేశారు ఈనెల 17వ తేదీ మార్చి నెల 2025 వ తేదీ నుండి 1 వ తేదీ ఏప్రిల్ 2025 వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఏర్పాట్లకు పూర్తిచేసినట్లు ఎంఈఓ తైమురి భాష గారు తెలియజేశారు మండలంలో ఆరు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని వారు తెలిపారు

1.జివిఆర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల 297 మంది
2.జెడ్పిహెచ్ఎస్ జి కోడుమూరు ఏ సెంటర్ 240 మంది
3.జడ్పిహెచ్ఎస్ జి కోడుమూరు బి సెంటర్ 200 మంది
4.ఏపీ మోడల్ స్కూల్ కోడుమూరు 255 మంది
5.ఏపీ ఆర్ ఎస్ గోరంట్ల 199 మంది 6.జడ్పిహెచ్ఎస్ లద్దగిరి 234 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారని ఎంఈఓ టైమురి భాష గారు తెలిపారు ఇందులో భాగంగా ఎంఈఓ గారు మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగే పదవ తరగతి పరీక్ష కేంద్రాలకు చీఫ్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లుగా రామచంద్రుడు సుంకురావు శ్రీనివాసులు మాదన్న నాగరాజకుమారి రమేష్ మద్దయ్య శ్రీనివాసులు గంగాధర్ నాయుడు భాస్కరు సునీల్ రాజు శివుడు పర్యవేక్షిస్తున్నారు ఈ పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షలు జరుగు రోజులంతా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అలాగే సెంటర్ల పరిసరాలలో పరీక్షలు జరుగుతున్నంతవరకు జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని తెలియజేశారు 10వ తరగతి పరీక్షలు ప్రభుత్వ ఆదేశాను ప్రకారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పగడ్బంతిగా నియమించడం జరుగుతుందని కాబట్టి విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా చక్కగా చదువుకొని విద్యార్థులంతా పరీక్షలకు హాజరుకావాలని విద్యార్థులు స్వేచ్ఛగా ఆహ్లాదకర వాతావరణం లో జరిగేటట్లు ఏర్పాటు చేయడం జరిగింది పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు ఆరోగ్యరీత్యా మెడికల్ సిబ్బందిని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఎంఈఓ గారు తెలిపారు

# కలిసొచ్చిన అదృష్టం




తొలిఅడుగు, ఇది లార్జ్, మిడ్-క్యాప్ ఈక్విటీ ఫండ్ల వర్గంలోకి వస్తుంది. ఈ స్కిమ్‌ను మార్చి 11, 2005న ప్రారంభించారు. ఇది బాటమ్-అప్ స్టాక్ పెట్టుబడి వ్యూహాన్ని ఉపయోగిస్తుంది. ఈ ఫండ్ భవిష్యత్తులో సంపన్నులు అయ్యే అవకాశం ఉన్న మిడ్‌క్యాప్ కంపెనీల షేర్లలో పెట్టుబడి పెడుతుంది.. మీరు లక్షాధికారి కావాలనుకుంటున్నారా? అలా అయితే, ఈ వార్త మీ కోసమే. చాలా మంది నేరుగా స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడానికి బదులుగా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెడుతున్నారు. మ్యూచువల్ ఫండ్లలో వాయిదా ల ద్వారా లక్షాధికారిగా మారడం సాధ్యమే. కానీ దానికి క్రమశిక్షణ, ఓర్పు, సరైన వ్యూహం అవసరం. అలాంటి ఒక నిధి కెనరా రోబెకో ఎమర్జింగ్ ఈక్విటీస్ ఫండ్. ఈ పథకం వల్ల కేవలం రూ.10 వేల వాయిదా పెట్టుబడిదారులు మాత్రమే లక్షాధికారులు అయ్యారు. కెనరా రోబెకో ఎమర్జింగ్ ఈక్విటీ ఫండ్ 20 సంవత్సరాలలో నెలకు కేవలం రూ.10,000 వాయిదా ని రూ.1.9 కోట్లుగా మార్చింది. ఆ పెట్టుబడిదారుడు ఈ పథకంలో నెలకు రూ.10,000 చొప్పున 10 సంవత్సరాలు పెట్టుబడి పెట్టి ఉంటే నేడు డబ్బు విలువ రూ.28.47 లక్షలు అయ్యేది. ఇది లార్జ్, మిడ్-క్యాప్ ఈక్విటీ ఫండ్ల వర్గంలోకి వస్తుంది. ఈ స్కిమ్‌ను మార్చి 11, 2005న ప్రారంభించారు. ఇది బాటమ్-అప్ స్టాక్ పెట్టుబడి వ్యూహాన్ని ఉపయోగిస్తుంది. ఈ ఫండ్ భవిష్యత్తులో సంపన్నులు అయ్యే అవకాశం ఉన్న మిడ్‌క్యాప్ కంపెనీల షేర్లలో పెట్టుబడి పెడుతుంది. ఈ మ్యూచువల్ ఫండ్ పథకంలో ఐసిఐసిఐ బ్యాంక్, ఇండియన్ హోటల్స్, భారత్ ఎలక్ట్రానిక్స్ వంటి ప్రధాన కంపెనీల షేర్లు ఉన్నాయి. ఇదే సమయంలో నెలకు రూ.10 వేల చొప్పున సిప్ చేసిన వారికి ఇన్నేళ్లలో చేతికి రూ. 2 కోట్ల వరకు రావడం విశేషం. చాలా వరకు సిప్ పెట్టుబడుల కోసమే జనం ఆసక్తి చూపిస్తుంటారు. ఇక 2025, జనవరి 31 వరకు ఈ లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్ ఈక్విటీల్లో 98.30 శాతం పెట్టుబడులు పెట్టగా.. 1.70 శాతం ఇతర ఆస్తుల్లో పెట్టుబడులు పెడుతుంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ అలొకేషన్ విషయానికి వస్తే.. ఈ ఫండ్ లార్జ్ క్యాప్ స్టాక్స్‌లో 46.84 శాతం, మిడ్ క్యాప్ స్టాక్స్‌లో 35.32 శాతం, ఇతర అసెట్స్‌లో 1.70 శాతం, స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో 16.15 శాతంగా వాటా ఉంది.

# బంగారం ధర ఇంత పెరిగిందా..?

తొలిఅడుగు, బంగారం ఒక ప్రధాన పెట్టుబడిగా ఉపయోగపడుతుంది. వివాహాలు, పండుగలలో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ సంఘటనలు, డిమాండ్, సరఫరా వంటి అనేక కారణాల వల్ల ఈ ధరలు మారుతూ ఉంటాయి. బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత బంగారం ధరలు అందనంత ఎత్తుకు చేరుకుంటున్నాయి. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. పెళ్లిళ్ల ఇతర శుభకార్యాలలో బంగారం షాపులన్ని మహిళలతో కిటకిటలాడుతాయి. తాజాగా మార్చి 14న బంగారం ధరలు భారీగా పెరిగాయి. వెండి కూడా అదే బాటలో వెళుతోంది. ఈ ధరలు రాత్రి 9 గంటల సమయానికి నమోదైనవి మాత్రమే. దేశీయంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా 11,00 వరకు పెరుగగా, అదే 24 క్యారెట్లపై రూ.1200 వరకు ఎగబాకింది. ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.82,300 ఉండగా, అదే 24 క్యారెట్ల ధర రూ.89,780 వద్ద కొనసాగుతోంది. అంటే రూ.90 వేల చేరువలో ఉంది. రానున్న రోజుట్లో లక్ష రూపాయలు దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం వెండి ధర కిలోపై ఏకంగా రూ.2000 వరకు పెరిగింది. ప్రస్తుతం కేజీ సిల్వర్ ధర రూ.1,03,000 ఉండగా, చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాల్లో రూ.1,12,000 వరకు ఉంది. ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లు పెరగడం ఈ ర్యాలీకి కారణమయ్యాయి. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం, యూరోపియన్ దిగుమతులపై 200% సుంకాలు విధించాలనే ట్రంప్ నిర్ణయం కారణం కావచ్చు. గత సంవత్సరం కాలంగా ప్రపంచ ఆర్థిక అస్థిరత, కేంద్ర బ్యాంకులు డాలర్ ఆధారిత నిల్వల నుండి దూరంగా ఉండటం వలన బంగారం డిమాండ్ పెరిగింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మధ్య పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించడంతో కేంద్ర బ్యాంకులు తమ బంగారం నిల్వలను పెంచుకున్నాయి. 2024 లో పోలాండ్, టర్కియే, భారతదేశం అతిపెద్ద కొనుగోలుదారులు. దేశీయంగా, అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థలు హాల్ మార్కులను ఇస్తాయి. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875 అని, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది.

# అనుపమ సినిమాతో సమంత రీ ఎంట్రీ



తొలిఅడుగు, సినిమా : ఖుషి తర్వాత స్క్రీన్ పై కనిపించకుండా పోయిన సమంతా తిరిగి ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. తన స్వంత ప్రొడక్షన్ లో రూపొందుతున్న మా ఇంటి బంగారం రిలీజ్ డేట్ గట్రా బయటికి చెప్పకుండా సైలెంట్ గా షూటింగ్ చేసేస్తున్నారు. సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ స్పందన అంతంత మాత్రంగానే రావడంతో బలమైన కంబ్యాక్ కోసం సామ్ ప్లాన్లు వేసుకుంటోంది. తన బెస్ట్ ఫ్రెండ్ దర్శకురాలు నందిని రెడ్డికి ఓకే చెప్పడం చూశాం. కానీ దీనికన్నా ముందే సామ్ ఒక సినిమాలో క్యామియో రూపంలో కనిపించనుంది. అదే అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్ చేస్తున్న పరదా. ఈ సినిమాలో సామ్ ఒక కీలక పాత్ర చేస్తోందని, క్యారెక్టర్ గెటప్ రెండూ విభిన్నంగా గతంలో చూడని తరహాలో ఉంటాయని టీమ్ నుంచి అందుతున్న సమాచారం. కొన్ని వారాల క్రితం రిలీజైన టీజర్ లో పరదా కంటెంట్ షాకింగ్ గా ఉండబోతోందనే క్లూస్ ఇచ్చారు. ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వంలో ఈ విలేజ్ థ్రిల్లర్ లో దర్శన రాజేంద్ర, సంగీతలకు చాలా ప్రాధాన్యం ఉన్న పాత్రలు దక్కాయి. వీళ్లకు సమంతకున్న కనెక్షన్ ఏంటనేది సినిమాలోనే చూడాలని అంటున్నారు. సో అఫీషియల్ కంబ్యాక్ గా సామ్ కు పరదానే నిలవనుంది. విడుదల తేదీ ఇంకా నిర్ణయించలేదు కానీ వేసవిలోనే రాబోతోంది. ఇదలా ఉంచితే సమంత తర్వాత ఏం చేయనుందనేది ఇంకా సస్పెన్స్ గానే ఉంది. రామ్ చరణ్ 17 కోసం దర్శకుడు సుకుమార్ తన పేరుని పరిశీలిస్తున్నట్టు వచ్చిన వార్త పుకారేనని ఆ టీమ్ వర్గాలు చెబుతున్న మాట. స్క్రిప్ట్ లాకయ్యే దశలో హీరోయిన్ వేట జరుగుతుందని, అప్పటిదాక ఇవన్నీ ఊహాగానాలుగానే చూడాలని అంటున్నారు. ఇక సిటాడెల్ సీజన్ 2 ఉంటుందో లేదో అనేది అనుమానంగానే ఉంది. ఆర్థిక కారణాల వల్ల బ్రేక్ పడిన వెబ్ సిరీస్ రక్త్ బ్రహ్మాండ్ త్వరలోనే కొనసాగబోతోందట. సమంతాకి ఇది చాలా ముఖ్యం. సరికొత్త హారర్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా తీర్చిదిద్దుతున్నారట.

# హిట్ 3 బుకింగ్స్ మొదలెట్టొచ్చు



తొలిఅడుగు, సినిమా : కోర్ట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నాని మాట్లాడుతూ ఒకవేళ ఈ సినిమా నచ్చకపోతే హిట్ 3 చూడొద్దంటూ పిలుపునివ్వడం ఎంత హాట్ టాపిక్ అయ్యిందో చూశాం. ఎంత నమ్మకం ఉన్నా మరీ ఇంత పెద్ద స్టేట్ మెంట్ ఇవ్వడం ఏంటని అభిమానులు కూడా ఆశ్చర్యపోయారు. కానీ నాని కాన్ఫిడెన్స్ మరోసారి గెలిచింది. కోర్ట్ యునానిమస్ విన్నర్ గా నిలిచింది. సాధారణంగా కోర్ట్ రూమ్ డ్రామాలు టాలీవుడ్ లో ఆడిన దాఖలాలు తక్కువ. ఇప్పుడు హిలేరియస్ అంటాం కానీ అప్పట్లో చెట్టు కింద ప్లీడర్ కూడా యావరేజే. వకీల్ సాబ్ వంద కోట్లు దాటలేదు. అందుకే కోర్ట్ విజయావకాశాల మీద అనుమానాలు లేకపోలేదు. ఇప్పుడవన్నీ బద్దలైపోయాయి. కోర్ట్ బుకింగ్స్ మొదటి రోజుకు పోటీగా శని ఆదివారాలు ఎక్కువగా జరిగే సంకేతాలు కనిపిస్తున్నాయి. పోటీలో ఉన్న వాటిని తోసిరాజని బుకింగ్ ట్రెండ్స్ లో జోరు చూపిస్తోంది. ఇప్పుడు నాని నిశ్చింతగా ఉన్నాడు. ఇవాళ జరిగిన సక్సెస్ ప్రెస్ మీట్ లో హిట్ 3 బుకింగ్స్ మొదలుపెట్టమంటారా అంటూ జోకేసినా తన మాట గెలిచిన ఆనందం మొహంలో కనిపించింది. హిట్ 3కి ప్రత్యేకంగా కోర్ట్ ద్వారా బజ్ రావాల్సిన అవసరం లేకపోయినా నాని హామీ వల్ల రెండింటికి ముడిపడింది. ఇప్పుడది తీరిపోవడంతో న్యాచురల్ స్టార్ అభిమానుల సంతోషం మాములుగా లేదు. మే 1 విడుదల కాబోతున్న హిట్ 3 ప్రమోషన్లు పాటల విడుదలతో వచ్చే వారం నుంచి మొదలుపెట్టొచ్చని సమాచారం. నాని ఈ ప్రాజెక్టుని చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాడు. మొదటి రెండు భాగాల్లో నటించిన విశ్వక్ సేన్, అడివి శేష్ ల కంటే తన మార్కెట్ పెద్దది కావడంతో బడ్జెట్ కూడా లెక్క చేయకుండా రిస్కీ లొకేషన్లో షూటింగ్ కి ఎస్ చెప్పాడు. దర్శకుడు శైలేష్ కొలను మీద నమ్మకంతో పెద్ద స్కేల్ మీద నిర్మించాడు. వయొలెన్స్ ఏ స్థాయిలో ఉంటుందో టీజర్ శాంపిల్ లో చూపించారు. ఇక ట్రైలర్ ఎలా ఉండబోతోందనే అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. థియేట్రికల్ బిజినెస్ పెద్ద ఎత్తున ఉండబోతోంది.

# ఖైదీ 2 ఎప్పుడు రావొచ్చంటే



తొలిఅడుగు, సినిమా : సౌత్ ఇండియన్ మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్ గా పేరొందిన లోకేష్ కనగరాజ్ కు మర్చిపోలేని బ్రేక్ ఇచ్చింది ఖైదీ. తెలుగులో కార్తీ మార్కెట్ కి తిరిగి జీవం పోసింది కూడా ఈ బ్లాక్ బస్టరే. కేవలం ఒక రాత్రిలో జరిగే సంఘటనలు తీసుకుని పీక్స్ హీరోయిజం చూపించిన తీరుకి ఆడియన్స్ థ్రిల్ అయ్యారు. ఏకంగా విజయ్ లాంటి స్టార్ పిలిచి మరీ ఛాన్స్ ఇచ్చాడంటే అది ఖైదీ ప్రభావమే. అందుకే ఆ క్లాసిక్ అంటే అభిమానులకు తగని మక్కువ. అయితే ఆ సినిమాలో చాలా ప్రశ్నలు మిగిలిపోయాయి. ముఖ్యంగా కార్తీ ఎందుకు జైలుకొచ్చాడనే పాయింట్. ఇవన్నీ సీక్వెల్ లో చూపిస్తానని లోకేష్ చెబుతూ వచ్చాడు. రజనీకాంత్ కూలి తర్వాత ఖైదీ 2నే మొదలవుతుందని చెన్నై వర్గాలు గతంలో ఉటంకించాయి. తాజా అప్డేట్ ప్రకారం ఇప్పుడీ సీక్వెల్ 2026 ఏప్రిల్ కి వాయిదా వేశారట. అంటే దీనికన్నా ముందు మరో సినిమా తీస్తాడానే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ సూర్యతో రోలెక్స్ ఏమైనా పట్టాలు ఎక్కిస్తాడానే డౌట్ కూడా వస్తోంది. క్లారిటీ ఏంటంటే కూలి ఈ దసరా లేదా దీపావళికి రిలీజవుతుంది. ఆ తర్వాత లోకేష్ కొంచెం బ్రేక్ తీసుకుంటాడు. అంటే డిసెంబర్ దాకా అనుకుందాం. కొత్త స్క్రిప్ట్ మొదలుపెట్టినా దానికో ఆరు నెలలు పైనే కావాలి. అంటే అటు ఇటుగా ఏప్రిల్ వచ్చేస్తుంది. సో ఖైదీ 2నే నెక్స్ట్ అనే క్లారిటీ వస్తున్నట్టేగా. రోలెక్స్ కి ఇంకా చాలా టైం పడుతుంది. ఎందుకంటే రెట్రో అయిపోయింది. 45వ సినిమా ఇంకా సగమే అయ్యింది. వెట్రిమారన్ వడివాసల్ కోసం సూర్య ఎక్కువ సమయం త్యాగం చేయాల్సి ఉంటుంది. వీటి మధ్యలో రోలెక్స్ అవ్వని పని. పోనీ విక్రమ్ 2 అనుకుంటే అటు కమల్ హాసన్ కూడా బిజీగా ఉన్నారు.

# టీజర్ రిలీజ్‌కి రంగం సిద్ధం



తొలిఅడుగు, సినిమా : నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ఇప్పటికే ఫస్ట్ లుక్ స్ట్రాంగ్ ఇంపాక్ట్‌ని క్రియేట్ చేసింది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. తాజాగా ప్రీ-టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. రాబోయే ఇంటెన్స్ యాక్షన్, ఉత్కంఠను రుచి చూపించే అద్భుతమైన ప్రీ-టీజర్ విడుదలతో ఉత్సాహం న్యూ హైట్స్‌కి చేరుకుంది. ప్రీటీజర్‌లో కళ్యాణ్ రామ్ ఒక పడవపై కూర్చుని, సముద్రం వైపు చూస్తూ తన చూపులు కదలకుండా కనిపిస్తున్నారు. రక్తంతో తడిసిన అతని చొక్కా, అతని చుట్టూ ఉన్న అల్లకల్లోలాన్ని సూచిస్తుంది, పడవలు దగ్గరకు వస్తున్నప్పుడు అతని ఫెరోషియస్ లుక్ జరగబోయే పెద్ద యుద్ధాన్ని చూస్తోంది. ప్రీ-టీజర్ జరగబోయే బ్లాస్ట్‌కి టోన్ సెట్ చేసింది. ఇది యాక్షన్ రోలర్ కోస్టర్‌ను అందిస్తుంది. అజనీష్ లోక్‌నాథ్ స్వరపరిచిన నేపథ్య సంగీతం పవర్‌ఫుల్‌గా ఉంది. టీజర్‌ను ఈనెల 17న విడుదల చేయటానికి మేకర్స్ రంగం సిద్ధం చేశారు. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, డీవోపీ: రామ్ ప్రసాద్, ఎడిటర్: తమ్మిరాజు, సమర్పణ: ముప్పా వెంకయ్య చౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా, ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి, యాక్షన్: రామకృష్ణ, పీటర్ హెయిన్.

# కోర్ట్ ఓపెనింగ్... అదిరింది యువరానర్

తొలిఅడుగు, సినిమా : నిర్మాతగా నాని జడ్జ్ మెంట్ ఎంత పర్ఫెక్ట్ గా ఉంటుందో కోర్ట్ రూపంలో మరోసారి ఋజువైపోయింది. ప్రీమియర్లతో కలిపి తొలి రోజు 8 కోట్లకు పైగా గ్రాస్ వచ్చిందనే రిపోర్ట్ ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరుస్తోంది. సినిమా బాగుంటుందని ఆశించినా వసూళ్లు ఇంత వేగంగా పికప్ అవుతాయని భావించలేదని, కంటెంట్ నచ్చితే ప్రేక్షకులు ఎంత బాగా రిసీవ్ చేసుకుంటారో చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ అక్కర్లేదని బయ్యర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నిన్న హోలీ సెలవు రోజుని పూర్తిగా వాడుకుంది కోర్ట్ ఒకటే. బుక్ మై షోలో గత ఇరవై నాలుగు గంటల్లో లక్షా ఇరవై వేలకు పైగా టికెట్లు అమ్ముడుపోవడం దానికి నిదర్శనం. ఈ రోజు శనివారం, రేపు ఆదివారం కోర్ట్ మరింత బలంగా నిలవనుంది. స్క్రీన్లు పెంచుతున్నారు. ముందు తక్కువంచనా చేసి పరిమిత షోలు వేసిన బిసి సెంటర్లలో ఒక్కసారిగా సీన్ మారిపోయింది. స్టార్ క్యాస్టింగ్ లేకుండా ఒక సీరియస్ కోర్ట్ రూమ్ డ్రామాకు ఇంత స్థాయి స్పందన నిజంగా రికార్డే. పోటీలో ఉన్న దిల్ రుబాకు ప్రతికూల ఫలితం రావడంతో అధిక శాతం ప్రేక్షకులకు నాని మూవీనే ఛాయస్ అవుతోంది.

# రాహుల్ అద్భుత క్రికెటర్




తొలిఅడుగు, టీమిండియా స్టార్ ఆటగాడు కెఎల్ రాహుల్‌పై ఆస్ట్రేలియా అగ్రశ్రేణి ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ప్రశంసలు కురిపించాడు. టీమిండియాలో రాహులే కీలక ఆటగాడు అనడంలో ఎలాంటి సందేహం లేదన్నాడు. ఎలాంటి పరిస్థితి ఎదురైనా తట్టుకుని ముందుకు సాగే సత్తా అతనిలో ఉందన్నాడు. ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలో రాహుల్ అసాధారణ ఆటతో అలరించాడని, జట్టు టైటిల్ సాధించడంలో కీలక పాత్ర పోషించాడని ప్రశంసించాడు. ప్రస్తుతం భారత జట్టులో రాహులే అత్యంత ప్రధాన ఆటగాడని, ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే ప్రవీణ్యం అతనిలో ఉందన్నాడు. భవిష్యత్తులో భారత జట్టు కీలక ఆటగాళ్లలో రాహుల్ ఎదుగుతాడని జోస్యం చెప్పాడు. జట్టు యాజమాన్యం అతనిపై నమ్మకం ఉంచాల్సిన అవసరం ఉందన్నాడు. రాహుల్‌కు టీమిండియాలో తగినంత గుర్తింపు లభించడం లేదని స్టార్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా జట్టు యాజమాన్యం ఈ విషయంలో దృష్టి సారించి రాహుల్‌కు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించాడు. కాగా, ఛాంపియన్స్ ట్రోఫీ సాధించేందుకు టీమిండియా అన్ని విధాలుగా అర్హురాలైని పేర్కొన్నాడు. దుబాయిలో ఆడినా ఆస్ట్రేలియాలో ఆడినా ట్రోఫీ సాధించే సత్తా టీమిండియాకు ఉందన్నాడు.

# ఢిల్లీ కెప్టెన్‌గా అక్షర్ పటేల్



తొలిఅడుగు, ఐపీఎల్-2025 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్ ఎవరన్న ఉత్కంఠకు తెరపడింది. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ తమ కెప్టెన్‌గా నియమించింది. కాగా ఢిల్లీ క్యాపిటల్స్ తొలుత కేఎల్ రాహుల్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేయాలని భావించింది. కానీ అందుకు రాహుల్ సుముఖత చూపకపోవడంతో అక్షర్‌కు తమ జట్టు పగ్గాలను ఢిల్లీ యాజమాన్యం అప్పగించింది. ఐపీఎల్‌లలో అక్షర్ పటేల్ ఓ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనుండడం ఇదే తొలిసారి. కాగా అక్షర్ 2019 నుంచి ఢిల్లీ జట్టుతో కొనసాగుతున్నాడు. ఐపీఎల్-2025 మెగా వేలానికి ముందు రూ. 16.50 కోట్ల భారీ ధర వెచ్చించి అక్షర్‌ను ఢిల్లీ రిటైన్ చేసుకుంది. ఇక కెప్టెన్‌గా ఎంపికైన అక్షర్ పటేల్‌కు తన సహచర ఆటగాడు కేఎల్ రాహుల్‌కు అభినందనలు తెలిపాడు. ”కంగ్రాట్స్ బాపు(అక్షర్ పటేల్). ఈ సరికొత్త ప్రయాణంలో మీకు అంతా మంచి జరగాలని కోరుకుంటున్నాను. నా వంతు సపోర్ట్ మీకు ఎల్లప్పుడూ ఉంటుంది” అని రాహుల్ తన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చాడు. గాయపడ్డ జస్పీత్ బుమ్రా ఈనెల 22 నుంచి ప్రారంభమయ్యే ఐపిఎల్ తొలి సీజన్ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఏప్రిల్ తొలి లేదా రెండో వారంలో ముంబయి జట్టుతో కలిసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఎన్ని మ్యాచ్‌లకు బుమ్రా దూరంగా ఉంటాడో ఇప్పుడే చెప్పలేమని ఆ ఫ్రాంచైజీ తాజాగా ప్రకటించింది. బుమ్రా తొలి వారం ముగిశాక వస్తే.. అప్పటికీ ముంబయి ఐదు మ్యాచ్‌లు ఆడేస్తుంది. ప్లేఆఫ్స్ రేసులో వెనుకబడకుండా ఉండాలంటే వాటిలో మూడు మ్యాచుల్లోనైనా ముంబయి గెలుపొందాల్సి ఉంది.

# పొట్టి క్రికెట్‌కు సర్వం సిద్ధం




తొలిఅడుగు, అభిమానులు ఎంతో ఆతృతతో ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) సీజన్ 2025కి మార్చి 22న తెరలేవనుంది. మే 25న కోల్‌కతాలో జరిగే ఫైనల్‌తో మెగా టోర్నీకి తెరపడుతుంది. ఈసారి కూడా పది జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య మార్చి 23న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే మ్యాచ్‌తో టోర్నమెంట్ ప్రారంభమవుతోంది. ఈ సారి అన్ని జట్లు ట్రోఫీపై కన్నేశాయి. కిందటిసారి రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి ఎలాగైనా ఛాంపియన్‌గా నిలవాలనే పట్టుదలతో ఉంది. కోల్‌కతా కూడా టైటిల్ నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో పోరుకు సిద్ధమైంది. ఇక ఆరంభం నుంచి టోర్నమెంట్‌లో ఆడుతున్నా ఒక్కసారి కూడా ట్రోఫీని సాధించడంలో విఫలమవుతూ వస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ ఈసారి ఆ లోటును తీర్చుకోవాలని భావిస్తున్నాయి. మూడు జట్లు కూడా కొత్త కెప్టెన్ల సారథ్యంలో బరిలోకి దిగుతున్నాయి. ఢిల్లీ అక్షర్ పటేల్‌ను కెప్టెన్‌గా నియమించుకుంది. పంజాబ్ కింగ్స్ శ్రేయస్ అయ్యర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. ఇక బెంగళూరు సారథిగా రజత్ పటిదార్ ఎంపికయ్యారు. కొత్త కెప్టెన్ల సారథ్యంలో ట్రోఫీని గెలుచుకోవాలని ఈ మూడు జట్లు తహతహలాడుతున్నాయి. ఇక ప్రస్తుత ఛాంపియన్ కోల్‌కతా కూడా కొత్త సారథిని ఎంపిక చేసింది. ఈసారి అజింక్య రహానె కోల్‌కతా టీమ్ కెప్టెన్సీ బాధ్యతలను చేపట్టనున్నాడు. కిందటి సీజన్‌లో సారథిగా ఉన్న శ్రేయస్ అయ్యర్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ రిటేన్ చేసుకునేందుకు ఆసక్తి చూపించలేదు. దీంతో అతను వేలం పాటలో బరిలోకి దిగిన పంజాబ్‌కు ఎంపికయ్యాడు. పంజాబ్ టీమ్ భారీ మొత్తాన్ని వెచ్చించి శ్రేయస్‌ను సొంతం చేసుకుంది. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ కూడా భారీ ఆశలతో కనిపిస్తోంది. మెగా వేలం పాటలో రిషబ్ పంత్ భారీ మొత్తాన్ని వెచ్చించి సొంతం చేసుకుంది. అనుకున్నట్టే రిషబ్‌కే సారథ్య బాధ్యతలను అప్పగించింది. అతని కెప్టెన్సీలో లక్నో తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. గుజరాత్ టైటాన్స్ కూడా భారీ ఆశలతో పోరుకు సిద్ధమైంది. ఈసారి కూడా శుభ్‌మన్ గిల్ జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. రషీద్ ఖాన్, గ్లెన్ ఫిలిప్స్, రాహుల్ తెవాటియా, జోస్ బట్లర్ వంటి టి20 స్పెషలిస్టులు జట్టులో ఉన్నారు. మాజీ ఛాంపియన్‌లు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌లు కూడా మెరుగైన ప్రదర్శన ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. రెండు జట్లలోనూ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదు.

# ఐపీఎల్ 2025కు ముందు బీసీసీఐకి బిగ్ షాక్!



తొలిఅడుగు, భారత క్రికెట్ నియంత్రణ మండలికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్పోర్ట్స్ సైన్స్ వింగ్ హెడ్ నితిన్ పటేల్ ఈ నెలాఖరులోగా తన పదవికి రాజీనామా చేయనున్నారు. పటేల్ గతంలో భారత జట్టు, ముంబై ఇండియన్స్‌కు ఫిజియోగా ఉన్నారు. ఇప్పుడు అతని స్థానంలో కొత్త ఫిజియో కోసం బీసీసీఐ త్వరలో వెతకనుంది. క్రిక్‌బజ్‌లోని ఒక నివేదిక ప్రకారం.. నితిన్ పటేల్ ప్రస్తుతం తన నోటీసు వ్యవధిని పూర్తి చేస్తున్నాడు. అతని మూడేళ్ల పదవీకాలం ఏప్రిల్ 2022లో ప్రారంభమైంది. అది ఇప్పుడు ముగియబోతోంది. అతని పదవీ కాలంలో అంతర్జాతీయ క్రికెట్ లోని పెద్ద ఆటగాళ్ల పునరావాసం, పనిభారాన్ని నిర్వహించడం వంటి అనేక ముఖ్యమైన బాధ్యతలను పటేల్ నిర్వహించాడు. అతను జస్ప్రీత్ బుమ్రా, శ్రేయాస్ అయ్యర్, ఖూ రాహుల్, అనేక ఇతర ఆటగాళ్ల పునరావాసంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. ఏడాదికి పైగా తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి మహ్మద్ షమీ పునరాగమనంలో కీలక పాత్ర పోషించాడు. షమీ తిరిగి జట్టులోకి వచ్చిన తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత్ విజయంలో షమీ ముఖ్యమైన సహకారం అందించాడు. ప్రస్తుతం జస్ప్రీత్ బుమ్రా పునరావాసం నితిన్ పటేల్ చూస్తున్నారని నివేదిక పేర్కొంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా బుమ్రా గాయపడి అప్పటి నుంచి మైదానానికి దూరంగా ఉన్నాడు. అతని పర్యవేక్షణలో శ్రేయాస్ అయ్యర్, జస్ప్రీత్ బుమ్రాల కోలుకోవడం 2023 ాణ× ప్రపంచ కప్‌కు ముందు విజయవంతమైంది. ఈ టోర్నీలో భారత్ అజేయంగా నిలిచి ఫైనల్స్‌కు చేరుకుంది. శ్రేయాస్ అయ్యర్ 530 పరుగులు చేయగా, జస్ప్రీత్ బుమ్రా 20 వికెట్లు తీసి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. పటేల్ రాజీనామాకు కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదు. కానీ నివేదికల ప్రకారం.. అతను తన పత్రాలను సమర్పించాడు. జస్ప్రీత్ బుమ్రా ఇంకా పునరావాస ప్రక్రియను కొనసాగిస్తున్నాడు. కాబట్టి పటేల్ నిష్క్రమణ అతని కోలుకోవడంపై ఏమైనా ప్రభావం చూపుతుందా లేదా అనేది చూడాలి. రాబోయే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025లో మొదటి కొన్ని మ్యాచ్‌లకు బుమ్రా దూరంగా ఉండవచ్చని ప్రచారం జరుగుతోంది.

# ముంబై ఇండియన్స్‌కు భారీ షాక్!



తొలిఅడుగు, ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ మరో ఎనిమిది రోజుల్లో ప్రారంభం కానుంది. అయితే ఈ టోర్నమెంట్ ఆరంభానికి ముందు ముంబై ఇండియన్స్ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. గాయం కారణంగా జట్టు స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా కొన్ని మ్యాచ్‌లకు దూరం కానున్నట్లు సమాచారం. సిడ్నీలో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన ఐదో టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా వెన్ను భాగంలో గాయమైంది. అప్పటి నుంచి అతను మ్యాచ్‌లకు దూరంగా.. ఎన్‌సిఎలో ఉంటూ గాయం నుంచి కోలుకుంటున్నాడు. ఈ గాయం వల్లనే అతను ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఆడలేదు. అయితే గాయం నుంచి ఇంకా పూర్తిగా కోలుకోకపోవడంతో ముంబై ఇండియాన్స్ ఆడే తొలి మ్యాచ్‌లకు అతను దూరం అవుతాడని సమాచారం. ఏప్రిల్ మొదటి వారంలో బుమ్రా మళ్లీ జట్టుతో జత కట్టే అవకాశం ఉంది. ఆలోపు ముంబై.. చెన్నై సూపర్ కింగ్స్‌తో, గుజరాత్ టైటాన్స్‌తో, కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో మ్యాచ్‌లు ఆడనుంది. ఈ మూడు మ్యాచ్‌లకు బుమ్రా దూరం అయ్యే అవకాశం ఉంది. ఒకవేళ అతను పూర్తిగా కోలుకొని ఏప్రిల్‌లో జట్టులో చేరితే.. ఏప్రిల్ 4వ తేదీన లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగే మ్యాచ్‌లో అతను ఆడతాడు.